సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 04 ఆగస్టు 2024
పేజీలు : 12

# నాగారంలో వైభవంగా వన ఉత్సవం

**ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**



కీసర, మేజర్ న్యూస్ : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో వన ఉత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. నాగారం సెరినిటీ పాఠశాల అద్వర్యంలో జరిగిన వన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్,మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డిలు హాజరయ్యారు. శనివారం జరిగిన మహోత్సవంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలను నాటి ప్రజలందరు మొక్కలను నాటాలని బాధ్యతతో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమీషనర్ రాజేంద్ర కుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేష్, లావణ్య శ్రీనివాస్, లక్ష్మీ వేణు,జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, యువ నాయకులు కౌకుట్ల రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి కిషోర్, నోముల జంగారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి,నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



- సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ పెండింగ్‌లో ఉన్న ధరణీ దరఖాస్తులను ప్రణాళిక బద్దంగా పరిష్కరించాలి
- తహశీల్దార్ లను ఆదేశించిన.. కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి

మిగతా 2లో

## భాస్కర వైద్య కళాశాల
# బరితెగింపు




- నిరుపేద యువతులకు జిఎన్ఎమ్ కోర్సు ఎరా
- అత్యధికులు ఎస్సీ ఎస్టీ విద్యార్థులే వీరి లక్ష్యం
- యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్
- మూడేళ్లుగా రోజుకు 16 గంటలు వెట్టి చాకిరి
- జిఎన్ఎమ్ అడ్మిషన్ పేరుతో పైసలు వసూలు
- ఇప్పటివరకు చూపించని అడ్మిషన్ రిసిప్ట్
- 60 మంది యువతుల సర్టిఫికెట్లు వారి వదే
- అడిగితే లక్ష యాభై నుంచి మూడు లక్షల వరకు చెల్లించాలని డిమాండ్
- ప్రశ్నించిన వారిపై అబాండాలు మోపుతూ బ్లాక్‌మైల్
- దిక్కు తోచని స్థితిలో నిరుపేద యువతులు
- ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకోలు

2 లో



# రైతుల పక్షాన బీజేపీ పోరాటం

రంగారెడ్డి/శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం శనివారం నాడు శంషాబాద్‌లో జరిగింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని ప్రతీ మండలం నుండి బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంఘటనా మంత్రి చంద్రశేకర్ జీ, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, బూర నర్సయ్యలు ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ రంగారెడ్డి జిల్లాలో చేయవలసిన కార్యక్రమాలపై కొన్ని రాజకీయ తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఆ తీర్మాణాలు ఆరు గ్యారంటీల పేరుతో అలవి కాని హామీలతో పెద్దెత్తున కాంగ్రెస్ పార్టీ విషప్రచారం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో వంద రోజులో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసీ తెలంగాణ ప్రజలను మోసం చేసార ని నేతలు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా ఉనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోగొట్టె విధంగా ప్రయత్నం మొదలు పెట్టిందని విమర్శించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు జీహెచ్‌ఎంసీలో విలీన ప్రకటనను జిల్లా కార్యవర్గం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు రంగారెడ్డి జిల్లాను కూరగాయల జోన్‌గా చేస్తామని ప్రకటించారు. అది అలాగే వున్నది. వారి మెనిపెస్టోలో ముచ్చర్ల ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పారు. కావునా రద్దుచేసి రైతుల భూములను రైతులకు ఇచ్చేయాలని జిల్లా కార్యవర్గం డిమాండు చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేపెట్టిన బడ్జెట్‌లో రంగారెడ్డి జిల్లాకు మొండిచెయ్యి చూపించారని,

మిగతా 2లో

- సకల జనుల సమస్యలపై స్పందించమే పంథాగా పెట్టుకోవాలి
- పార్లమెంటు విలువను దిగజారుస్తున్న రాహుల్ గాంధీ
- విభజన రాజకీయాలతో దేశాన్ని విడగొట్టాలని కాంగ్రెస్ చూస్తుంది
- సీట్లు తగ్గినా... దేశ ప్రజలు మాత్రం బీజేపీ పార్టీవైపే వున్నారు
- తెలంగాణ బడ్జెట్టులో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు
- రంగారెడ్డి జిల్లా భూముల్లో ముఖ్యమంత్రి చేతివాటం
- ముచ్చర్ల ఫార్మా కంపెనీ భూములు రైతులకు తిరిగి ఇవ్వాలి
- రాష్ట్రంలోని పేదలకు వెంటనే రేషన్ కార్డులు పంపిణి చెయ్యాలి
- 2029లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది
- బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష బొక్క నర్సింహ్మారెడ్డి



# ఎల్ఆర్ఎస్‌కు అధికారులు చర్యలు చేపట్టాలి

- మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో 20968, గ్రామ పంచాయతీల పరిధిలో 12745 క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ


మిగతా 2లో

# రైతుల పక్షాన బీజేపీ పోరాటం

**మొదటిపేజీ తరువాయి...** మౌళిక సదుపాయాలను సైతం ఏకరువు పెట్టి... ఋణ మాఫీ చేస్తామని కొర్రీలు పెట్టి, కొంతమంది రైతులకే అదికూడ అరకొరగా చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతు భరోసా ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు, రైతుకూలీలకు రూ.12 వేలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు దాటినా ఇప్పటికీ ఇవ్వకుండ రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు యువ వికాసం కింద రూ.5 లక్షల విద్యా భరోసా ఊసేలేదని, రూ. 2 లక్షల ఉద్యోగాలు హామీ నీటిమీద హామీలాగే మిగిలిందని, రంగారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలకు భద్రత లేకుండ పోయిందని జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రె స్ పాలనలో గ్రామ పంచాయతీ వ్యవస్థ కుప్పకూలిందని, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఓ వైపు ధరణి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత పదేళుగా ఇళ్లులేని పేదలు ఎన్నొ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇంటి నిర్మాణనికి స్థలంతో పాటు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందచేయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రేషన్ కార్డులేక ఎందరో పేదలు బాధపడుతున్నారన్న బీజేపీ నేతలు... వెంటనే రేషన్ కార్డులు అందచేయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది, వెంటనే ఆయుష్మాన్ భారత్‌తోపాటు ఆరోగ్యశ్రీని పూర్తి స్థాయిలో అమలు చేయ్యాలని తీర్మాణం చేశారు. విధ్యా సంస్థలకు పెండింగులో వున్న ఫీజు రిఎంబర్స్‌మెంట్ బకాయిని చెల్లించాలని ఈ సమావేశంలో బీజేపీ తీర్మాణ ం చేసింది. ఈ సమస్యలన్నింటి పరిష్కారానికి భారతతీయ జనతాపార్టీ పూర్తి స్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ... నేడు భారతదేశంలో ప్రజలు పూర్తిగా బీజేపీవైపే వున్నారు అందుకు నిదర్శనం గతంలోకన్న దేశ వ్యప్తంగా 23 శాతం ఓట్లు బీజేపీకి పడ్డాయి కానీ సీట్లు తగ్గినా ఓట్ల శాతం పెరిగిందన్నారు. కాంగ్రేస్ పార్టీ మోసపూరిత హామీలతో బాండ్లు రాసిచ్చి ప్రజలను మభ్యపెట్టి సీట్లు పెంచుకోగలింది కీని ప్రజలు మాత్రం బీజేపీ వైపేవున్నారన్నారు. నేడు కాంగ్రేస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంటు విలువలనే కాలరాస్తున్నారన్నారు. దేశ బడ్జెట్టులో రాజకీయ్యాలు తెచ్చింది కాంగ్రేస్ పార్టీనే. నేడు దేశంలో కాంగ్రేస్ పార్టీ సమాజ విభజన రాజకీయ్యాలు చేస్తుంది ప్రజలు నమ్మె స్తితిలో లేరన్నారు. రంగారెడ్డి జిల్లాను గ్రేటర్ ఆంక్షలతో రేవంత్ రెడ్డి సర్వనాశనం చేస్తున్నారన్నారు జిల్లా అస్థిత్వం లేకుండా చేస్తున్నారన్నా రు. జిల్లాలో భూమి కోల్పోయిన రైతులకు వెంటనే న్యాయం చేయ్యాలి. రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఈ మోసపూరిత పరిపాలనకు చరమ గీతం పాడటానికి తెలంగాణ ప్రజలు 2029లో భారతీయ జనతాపార్టీకి పట్టం కట్టబోతున్నారన్నారు. నేడు ప్రవేపెట్టిన తీర్మాణాలను ప్రజలోకి తీసుకెళ్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజల తరఫున పోరాడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించి తెలంగాణ కాంగ్రేస్ ప్రభూత్వనికి అల్టిమేటం పంపించాలన్నారు. అందు రంగారెడ్డి జిల్లాని అన్ని మోర్చాల నాయకులు తమతమ కార్యచరణ సిద్ధం చేసుకుని ప్రజల మధ్యకు పోయి పోరాడాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు భాష, అంజన్ కుమార్ గౌడ్, కేఎస్ రత్నం, తోకల శ్రీనివాస్‌రెడ్డి, అందెల శ్రీరాములు, బుక్క వేణుగోపాల్, రాజ్‌భూపాల్ గౌడ్, ప్రేంరాజ్ యాదవ్, శ్రీధర్ తదితర బీజేపీ నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో మౌలిక వసతులు కల్పించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నాడు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, సీడీపీఓలతో అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 1600 అంగన్వాడీ కేంద్రాలన్నాయని, ఏడు ప్రాజెక్టుల ద్వారా 95 వేల మంది పిల్లలకు, 18 వేల మంది బాలింతలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణలకై కేటాయించిన నిధులను సద్వినియోగం చేసి కావలసిన త్రాగునీరు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణలను త్వరితగతిన పూర్తి చేసేలా సీడీపీఓలు బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడ్ పనులను కూడా పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుకు ఒకటి చోప్పున ఈ నెల 15 వరకు త్రాగునీరు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణనీ, అప్ గ్రేడ్ పనులు పూర్తి అయ్యేలా సీడీపీఓలు చొరవ చూపాలని తెలిపారు. సీడీపీఓలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పనులను స్వయంగా పర్యవేక్షించాలని, సీడీపీఓలు ఇంజనీర్ అధికారులు సమిష్టిగా కలిసి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజా రమణ, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, హయాత్ నగర్, ఆమన్ గల్, శేరిలింగంపల్లి, షాద్ నగర్, చేవె ళ్ల సీడీపీఓలు, ఇంజనీర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచన

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : ధరణి సమస్యల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం నుండి సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్‌ఏ వెబ్సైట్ (లిలిలి.ఇఇజూజీ.బ్ఛిజూజీనిణజీనిజీ.ణనీల.తిని) ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్‌ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లాలో జూన్ 30వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను వారం లోగా పరిష్కరిస్తామని తెలిపారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధి లోపు అన్నింటినీ పరిష్కరిస్తామని, అపరిష్కృతంగా ఉన్న ధరణి దరఖాస్తులు, సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అలాగే మ్యూటేషన్స్, కోర్టు కేసులకు సంబంధించిన దరఖాస్తులను కూడా పెండింగ్ లో లేకుండా చూస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్డీఓలు, తహశీల్దార్లతో మాట్లాడుతూ... పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు.

తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మూడు నుండి నాలుగు రోజుల్లోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అతి తక్కువ శాతం దరఖస్తులను పరిష్కరించిన మండలాలైన యాచారం, మంచాల్, మాడ్గుల్, చేవెళ్ళ, మొయినాబాద్, శంకర్ పల్లి, కందుకూర్, గండి పేట్ తహశీల్దార్లు దరఖస్తులు ఎక్కువ శాతం పెండింగులో లేకుండా మూడు రోజులలో పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో రంగారెడ్డి జిల్లా నుంచి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత్ రెడ్డి, సాయిరాం, వెంకట్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్లు సంబంధిత అధికారులు, తడితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌కు అధికారులు చర్యలు చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్ బిల్లుపై ప్రజాభి ప్రాయ సేకరణ,ధరణీ పెండింగ్ ధరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్‌ఏ వెబ్సైట్ (ఠీఠీఠీ.ఛిఛిజ్ట్చ్యూజ్చ్యూజ్చ్ఱ.జౌఠి.జీ) ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ (టౌట2024ట్ఛిర్టిఱజ్చ్యూజ్చ్ఱ.జౌఠి.జీ) ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్‌ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు.

*దరకాస్తులను ప్రణాళిక బద్దంగా పరిష్కరించాలి:.. కలెక్టర్ గౌతం*

జిల్లాలోని మండలాల తహశీల్దార్లకు జిల్లా కలెక్టర్ గౌతం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. వక్ఫ్ భూములు , ఇనాము భూములు , డిఫెన్స్ భూములు నిషేధించబడిన భూములలో ఉన్న దరఖాస్తులు తిరస్కరించబడునని తెలియజేసారు. కాగా, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు. ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను సహేతుకంగా పొందుపర్చాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి, డిఆర్వో హరి ప్రియ, ఆర్డీవో లు, సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## రెవెన్యూ అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలి కలెక్టర్ శశాంక రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం జిల్లా నుండి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సచివాలయం నుండి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, భూపరిపాలన ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆధ్వర్యంలో తెలంగాణా ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆమోదించిన, చట్టవిరుద్ధమైన లేఅవుట్ రూల్స్ రెగ్యులరైజేషన్, 2020 - అన్ని జఃలలో ఒఖీఖి అప్లికేషన్‌ల ప్రాసెసింగ్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్లు ప్రతీమా సింగ్, భూపాల్ రెడ్డిలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమవేశ మందిరం నుండి పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... లక్షలాది కుటుంబాలకు లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆర్డీఓ, ప్రాథమిక ఆరోగ్య కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**ఆర్డీఓ కార్యాలయంలో తహసిల్దార్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః ధరణి పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని, మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలోని ధరణి సహాయక కేంద్రాన్ని, రికార్డు గదిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ తెలిపారు. చికిత్స నిమిత్తం వచ్చిన బాలుడి అనారోగ్యంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో ఆర్డీవో వాసు చంద్ర, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, తహసిల్దార్ లక్ష్మీనారాయణలు ఉన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం.

# అభివృద్ధి పనులకు భూ సేకరణలో రైతులు సహకరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



**అప్పాయిపల్లి రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ కింద చేపట్టబోయే అభివృద్ధిలో భాగంగా భూ సేకరణ కోసం రైతులు సహకరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కొడంగల్ మండలం అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) రైతులతో సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. అప్పాయిపల్లి శివారులో ఏర్పాటు చేయనున్న మెడికల్, పశువైద్య కళాశాలల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రైతులకు 125 గజాల ఇంటి స్థలం కేటాయిస్తూ లేఅవుట్ అభివృద్ధి చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మెడికల్, వైద్య కళాశాలల ఏర్పాటుతో కొడంగల్ ప్రాంతం అభివృద్ధితో పాటు విద్యార్హత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉద్యోగాల కల్పనలో ఎలాంటి సందేహాలు ఉండోద్దు అన్నారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధితో వ్యాపారపరంగా స్థానికులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను వినతి పత్రం ద్వారా తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి పూర్ణచంద్రరావు, డీసీహెచ్‌ఎస్ ప్రదీప్‌కుమార్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



**సమావేశానికి హాజరైన అప్పాయిపల్లి రైతులు**

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**● ఎన్సీసీ తెలంగాణ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రసూనాధ్ ● పల్లవి పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపాల్ తనూజ**



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని,బాధ్యత, సేవ, వివేకం, క్రమశిక్షణ కలిగి ఉండడమే నిజమైన నాయకుడి లక్షణమని ఎన్సీసీ తెలంగాణ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రసూనాధ్ అన్నారు. పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్ డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపాల్ తనూజల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థి నాయకుల పదవీ స్వీకరణ కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కల్నల్ ప్రసూనాధ్ పాల్గొని విద్యార్థి నాయకులకు విలువైన సూచనలు చేశారు. జీవితంలో గెలవాలంటే సరైన దారిలో నడవడంతో పాటు వ్యక్తిత్వం, నిస్వార్థం, నిరంహకారం, కల్మషం లేకుండా ఉండడం వంటి సుగుణాలు కలిగి ఉండాలన్నారు. జీవితంలో ఎదగాలంటే కఠోర శ్రమతో పాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటన్నింటినీ అధిగమిస్తూ ఎంచుకున్న గమ్యానికి చేరుకోవాలన్నారు. సమాజంలోని పరిస్థితులను బట్టి విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలని ఉద్బోదించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను సులభంగా అధిగమించవచ్చని సూచించారు. విద్యార్థి నాయకులుగా తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పాఠశాల పేరు నిలపాలన్నారు. క్రమశిక్షణ కలిగి భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగి పాఠశాలకు, దేశానికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ , ప్రిన్సిపాల్ తనూజ విద్యార్థి నాయకులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను క్షుణ్ణంగా వివరించి ఎన్నికైన వారిని అభినందించారు. తొలుత విద్యార్థులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థి నాయకులకు బాధ్యతలను అప్పగిస్తూ బ్యాడ్జీలను బహుకరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులను సత్కరించారు.



## స్వచ్ఛదనం-పచ్చదనంపై

# అవగాహన కార్యక్రమం

## డిపిఓ జయసుధ



**సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ జయసుధ**

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామాలలో అభివృద్ధిని సాధించగలుగుతామని డిపిఓ జయసుధ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్ని గ్రామాలలో నీటి ట్యాంకులు శుభ్రం చేయడం మురుగు కాలువలు శుభ్రపరచడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు పరిసరాల పైన అవగాహన కల్పించినప్పుడే డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు సోకకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, ఎంపీవో సుందర్, ఎం ఏ ఓ తులసిరాం తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు**

# ఘనంగా సూరసింగ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు



**జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు**

తాండూరు మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్లూ టుడే పత్రిక ఎడిటర్ సూరసింగ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో కేక్ కట్ చేసి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు లక్ష్మీకాంత్, మిత్రులు లక్ష్మణ్, టిప్పు, సాజిద్ భాయ్ ఉన్నారు.

# శ్రీ విష్ణు,శివాలయంలో ఘనంగా అన్నదానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : మూడు చింతల పల్లి మండలంలోని ఉద్దమర్రి శ్రీ విష్ణు, శివాలయం వద్ద ప్రతి శనివారం ఘనంగా అన్నదానం నిర్వహించారు. పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్దమర్రి కి చెందిన ఉద్దమర్రి నర్సింహారెడ్డి (అడ్వకేట్) కుమారుడు పొట్టిగారి శ్రీధర్ రెడ్డి శాలిని దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఘనంగా మాస శివరాత్రి పూజలు

## - శామీర్‌పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో...



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రం శామీర్‌పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. తూముకుంట, శామీర్‌పేటకు చెందిన భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## స్వచ్ఛ ధనం.. పచ్చ ధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



యాచారం, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛ ధనం.. పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛధనం... పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి బాధ్యతతో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే తగు చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, ఈజీఎస్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, వివో ఏలు, ఆశ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్, ఫీల్డ్ ఆఫీసర్లు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో జర భద్రం

### అవగాహన సదస్సులో విద్యార్థులకు సూచించిన

### యాచారం సీఐ శివశంకర్





యాచారం, మేజర్ న్యూస్ (ఆగస్టు 02) : మండల పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు జాగ్రత్తలు పాటించాలని అవగాహన సదస్సును యాచారం సీఐ శివశంకర్ ఏర్పాటు చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నకిలీ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ లు, ఈ సిమ్ కార్డులు, మోసాలు, మోసపూరితమైన లింకులు, ఓటిపిలు, నేరాల నిర్వహణ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా మోసపూరితమైన కాల్స్, ఎస్ఎంఎస్ లు, వచ్చినప్పుడు 100కు టోల్ ఫ్రీ కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో సుమారు 1530 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సోలి కుమారి, ఎస్సైలు మధు, గోపాల్ నాయక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : జిల్లాలోని చేనేత కార్మికులకు మరియు అనుబంద కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నేతన్నకు బీమా పథకం పేరుతో సంక్షేమ పథకాను ప్రవేశపెట్టినంది. ఈ పథకములో చేరడానికి చేనేత కార్మికులు మరియు అనుబంద కార్మికులు అర్హులని, గత సంవత్సరం ఈ పదకంలో చేరనివారు హైదరాబాద్‌లో చేనేత కార్మికులు జౌళి శాఖ కార్యాలయంలో ఈనెల 08వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ పథకంలో నమోదు అయిన కార్మికులు ఏదైనా కారణాల చేత మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ. 5 లక్షల భీమా వస్తుందని తెలిపారు. 18-59 సం. వయస్సు కల్గిన కార్మికులు మరియు అనుబంధ కార్మికులు వారి పాస్ పోర్ట్ సైజ్ పోటో, అధార్ కార్డ్ మరియు బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో పాటు నామిని ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలన్నారు.

## శంషాబాద్‌లో బరితెగించిన భూకబ్జాదారులు




శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలో సిప్లెక్స్ వద్ద ఉన్న హెచ్ఎండీఏ భూములను కొందరు దుండగులు ఆక్రమించేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమైయారు. హెచ్ఎండీఏ అధికారులు పోలీసులకు సమాచామివ్వడంతో భూకబ్జా దారులు ఘటనా స్థలంలో నాలుగు జేసీబీలను వదిలి పరిపోయారు. పోలీసులు ఈ నాలుగు జేసీబీలను సీజ్‌చేసి ఒక నిందితున్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిధులేవి.. నిర్వహణ ఎలా?

- పాఠశాలలు ప్రారంభమై 50 రోజులు
- స్కూలు గ్రాంటు విడుదల చేయని ప్రభుత్వం
- చాక్‌పీస్, డస్టర్ కొనుగోలుకు తప్పని ఇబ్బందులు
- సొంత డబ్బులు వెచ్చిస్తున్న టీచర్లు
- ఈ నెలలోనే స్వాతంత్ర్య వేడుకలు, ఎస్జీఎఫ్ క్రీడాపోటీలు



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పదే పదే చెబుతున్న పాలకులు, అధికారుల మాటలు క్షేత్రస్థాయిలో నీటిమూటలవుతున్నాయి. దీంతో స్కూళ్ల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు సవాల్‌గా మారింది. ఈ ఏడాది బడులు ప్రారంభమై 50 రోజులు గడుస్తున్నా పాఠశాల నిర్వహణ గ్రాంటు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా రెండు సార్లు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. స్కూళ్లు ప్రారంభమైన 15 రోజుల్లోపు మొదటి విడత, అక్టోబర్ తర్వాత రెండో విడత విడుదల చేయాలి. కానీ 2024-25 విద్యా సంవత్సరానికి సంబందించి తొలి విడత నిధులు ఇప్పటికీ మంజూరు కాలేదు. దీంతో చాక్‌పీస్, డస్టర్ కొనుగోలుకూ టీచర్లు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. పాఠశాల గ్రాంటుతో ప్రధానోపాధ్యాయులు చాక్‌పీస్‌లు, డస్టర్‌లు, విద్యార్థుల హాజరు పుస్తకాలు, ఇతరత్రా సామాగ్రి కొనుగోలు చేస్తారు. గణతంత్ర, రాష్ట్ర అవతరణ, స్వాతంత్ర్య తదితర దినోత్సవాల సందర్భంగా స్కూళ్లలో కార్యక్రమాల నిర్వహణ సున్నం వేయడం, చిన్న చిన్న మరమ్మతులు చేయిస్తారు. పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను బట్టి రూ.10 వేల నుంచి రూ. లక్ష వరకు గ్రాంటు విడుదలవుతుంది. గతేడాది మొదటి విడత నిధులు జులైలో రెండో విడత ఈ ఏడాది మార్చిలో విడుదల చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి నిధులివ్వక పోవడంతో పాఠశాలల నిర్వహణకు కష్టంగా ఉందని ఉపాధ్యాయులు అంటున్నారు.

**★ *15న స్వాతంత్ర్య దినోత్సవం..***

ప్రతి పాఠశాలలో క్రీడల నిర్వహణకు నిధులు రావాల్సి ఉంది. పీడీలు, పీఈటీలు ఉన్నా పరికరాలు లేకపోవడంతో విద్యార్థులకు ఆటలు ఆడించడం లేదు. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం ఉంది. ఈ నెలలోనే ఎస్జీఎఫ్ క్రీడలు నిర్వహించే అవకాశం ఉంది. పిల్లలకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. పలు పాఠశాలలకు గ్రామస్తులు, వివిధ సంఘాల వారు, ప్రజాప్రతినిధులు క్రీడా పరికరాలు అందిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదు. ఇప్పటికైనా పాఠశాలలకు గ్రాంటు విడుదల చేయాలని పలువురు ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు.

# సారూ... సర్వేయర్ ఏరీ..?

### తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



కేశంపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : రైతుల భూములకు సంబంధించి గట్ల పంచాయతి కానీ సరిహద్దు పంచాయతీ గాని వచ్చినప్పుడు టక్కున గుర్తుకువచ్చే రెవెన్యూ అధికారి ప్రభుత్వ సర్వేయర్. కానీ సుదీర్ఘకాలంగా కేశంపేట మండలంలో సర్వేయర్ లేక ఎన్నో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయి. ఈ విషయంపై ఇప్పటికైనా తహశీల్దార్ స్పందించాలని కోరుతూ... సారూ.. సర్వేయర్ ఏరీ..? అని కోరుతూ... స్థానిక బీజేపీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ... కేశంపేట్ మండల పరిధిలో సర్వేయర్ అసలున్నాడా..? లేడా..? అంటూ ప్రశ్నించారు. తమ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న రైతులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసుకుంటూ... ఇబ్బందులు పడుతుంటే... సర్వేయర్ ఎక్కడున్నాడంటూ ప్రశ్నించారు. ఎన్నో రోజుల నుండి సర్వే కోసం అభ్యర్థన చేసినప్పటికీ సర్వే నిర్వహించకపోవడం, సబ్సిడీల కోసం రైతులకు నక్ష అవసరం ఉన్న అది కూడా అందకపోవడం, రైతులకు రావాల్సిన సబ్సిడీలు కోల్పోతున్నార పేర్కొన్నారు. సరియైన సర్వేయర్‌ను మండలానికి రప్పించి, రైతులకు న్యాయం జరిగేల చూడాలని ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి తన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే రైతులతో కలిసి కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మహేష్, పారేశ్, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

### మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విజయవంతం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం ఈ మేరకు హిమాయత్‌సాగర్ కార్యాలయం కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చొరవ చూపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేసినట్లు వివరించారు. ఈ నెల 5 వ తేదీన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం, 6 వ తేదీన తాగునీరు, వర్షపునీరు సంరక్షణ, 7 వ తేదీన కాలవలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలు పూరించడం, 8 వ తేదీన ఆరోగ్యం, వీధికుక్కలపై దృష్టి పెట్టడం, 9 వ తేదీన ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడంపై చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాము, శ్రీనాథ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, స్రవంతి నరేందర్, పద్మావతి పాండు, అస్లాం, మేనేజర్ మంజులత, డీఈఈ, ఏఈ, ఎస్సై, టీఎంసీ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



**షాబాద్ : ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ శాఖ ఉద్యోగి మృతికి ఆ శాఖకు చెందిన షాబాద్ ఉద్యోగులు సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో రాష్ట్ర సాంకేతిక సహాయకుల అధ్యక్షుడైన సంజీవ్ కుమార్ మృతికి షాబాద్ మండల శ్రీ శక్తి భవన్ అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, పవన్, శ్రీనివాస్, శారద, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.**

# భూ సేకరణకు రైతులు సహకరించాలి

● వైద్య (నర్సింగ్) కళాశాల, పశు వైద్య శాలల నిర్మాణాలకు భూ సేకరణ ● అప్పాయిపల్లి రైతులతో అభిప్రాయ సమావేశం ● భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి అథారిటీ కింద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భూసేకరణ నిమిత్తం శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అప్పాయిపల్లి రైతులతో సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఎకరాకు 125 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ లేఅవుట్ అభివృద్ధి చేసి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైద్య (నర్సింగ్) కళాశాల, పశు వైద్య శాలల ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితో పాటు విద్యార్హత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగ కల్పనలో ఎలాంటి సందేహాలు వుండకూడదని కలెక్టర్ తెలిపారు. ప్రాంత అభివృద్ధి మూలంగా వ్యాపార పరంగా స్థానికులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను మెమోరండం ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక అధికారి పూర్ణ చంద్ర రావు, డిసీహెచ్‌ఎస్ ప్రదీప్ కుమార్, కొడంగల్ తహసీల్దార్ విజయ కుమార్‌లు పాల్గొన్నారు.



# గంజాయి,గుట్కా,డ్రగ్, అక్రమ రవాణా పై ఉక్కు పాదం

● శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు
● పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ
● ఫిర్యాదుదారులను గౌరవించి, సత్వర పరిష్కారం చూపాలి ● జిల్లా ఎస్పి నారాయణరెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులను గౌరవించి, వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని చన్గోముల పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు యాక్సిడెంట్ల నివారణకు చర్యలు చేపట్టాలని,ప్రజలకు రోడ్డు భద్రత విద్య పై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రతిరోజు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. చిన్నపిల్లలు తిని చిప్స్ చాక్లెట్లలో మత్తుపదార్థాలు కలుస్తున్నాయని వాటిని అరికట్టే విధంగా దృష్టి సారించాలని అన్నారు .గ్రామాలలో విధిగా పెట్రోలింగ్ చేయాలని గుట్కా



గంజాయి అక్రమ రవాణాలను అరికట్టాలని తెలిపారు. గుట్కాలు గంజాయి అమ్మే వారి పైన కొనే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ తగాదాలు భూ అక్రమాలు కబ్జాలు జరగకుండా శాంతి భద్రతలను నెలకొల్పాలని సూచించారు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఫిర్యాదుదారుల నుండి వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్,ఎస్ఐ మధుసూదన్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్.తో లేఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు

● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం వెల్లడి




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఆన్లైన్) చెల్లింపు పథకం ద్వార లేఔట్ల క్రమబద్ధీకరణ (ఎల్.ఆర్.ఎస్)కు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో, సరళీకృత చెల్లింపు పథకం (ఎల్.ఆర్.ఎస్) ద్వారా లేఔట్ల క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా , సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ప్రక్రియను సమర్ధవంతంగా నిర్యహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు మాట్లాడుతూ... జిల్లాలోని మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే, మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా రెవిన్యూ అధికారులు , మునిసిపల్ అధికారులు , ఇరిగేషన్ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు, కమిటీలను రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణపై పరిశీలించి తదుపరి అధికారులకు నివేదిక సమర్పించి, క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**స్వచ్ఛదనం – పచ్చదనంను విజయ వంతం చేయాలి:**

సి.డి.ఎం.ఏ డైరెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ల ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచందనం – పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలన్నారు. అదే విధంగా వీధి కుక్కల బారిన పడుతున్న ప్రజలను కాపాడే బాధ్యత అందరి మీద ఉందన్నారు. దానికి సంబంధించిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ ప్రకారం కుక్కల జననాలు తగ్గించాల్సి ఉందని, దానికి తగ్గ ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. అలాగే మునిసిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని పార్కులుగా, వాకింగ్ ట్రాక్స్‌గా, క్రీడా స్థలాలు గా రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనుమతులు లేని భవనాలను గుర్తించి వాటికి కూల్చివేయడానికే తగిన చర్యలు తీసుకుంటూ, అదనంగా నిర్మించిన భవనాలకు ప్రస్తుత ప్రభుత్వ విధానాల ప్రకారం పన్ను విధించాలన్నారు.ఈ కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా, అడిషనల్ కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.




# సచ్ఛదనం –పచ్ఛదానంను విజయవంతంగ నిర్వహించాలి

● ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి



సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని విజయవంతంగా నిర్వహించాలని ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు.శనివారం మండలం లోని ఎంపిడివో కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం వివిధ అంశాలపై అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు. ఆగస్టు 5నుండి 9వ తేది వరకు స్వచ్ఛదనం –పచ్చదనం చేపట్టే వివిధ అంశాలను అధికారులకు వివరించారు. ఐదు రోజులపాటు వివిధ అంశాలను రోజు వారీగా చేపట్టవలసిన పనులపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వామి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నా రు. వ్యక్తిగత పరిశుభ్రత వ్యాధులు ప్లాస్టిక్ వాడటంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు అంగన్వాడీలు ఆరోగ్య కేంద్రాలు బస్టాప్‌లో పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యార్థులకు వ్యాసరచన పద్య గేయాల పోటీలు నిర్వహించి మొదటి బహుమతి రెండో బహుమతి అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఏవో లావణ్య తహసిల్దార్ విజయ్ కుమార్ ఎస్సై రవి గౌడ్ పంచాయితీ సెక్రటరీలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రైసుమిల్లు షెడ్డు కూల్చివేత



రైస్‌మిల్లు యజమానితో మాట్లాడుతున్న అధికారులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రైసుమిల్లును ఏర్పాటు చేశారని అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. దుద్యాల గేటు శివారులో గల సర్వే నెం.1090లో గల ప్రభుత్వ భూమిలోని కొంత భాగంలో గురు రాఘవేంద్ర రైస్‌మిల్లును నిర్మించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో శనివారం అధికారులు, పోలీసులు ప్రభుత్వ స్థలంలో నిర్మించిన రైస్‌మిల్లు సగ భాగం షెడ్డును జేసీబీల సహాయంతో కూల్చివేశారు. ఇదీలా ఉండగా రైస్‌మిల్లు యజమాని ఆక్రమించిన భూమిని 30 రోజుల్లో ప్రభుత్వానికి అప్పగించడంతో పాటు రైస్‌మిల్లు ఏర్పాటుకు అనుమతులు తీసుకుంటామని లిఖిత పూర్వకంగా అధికారులకు అందించారు. పట్టా భూమిలో నిర్మించిన వారికి నోటీసులు ఇచ్చి అనుమతులు తీసుకోవాలని రైస్‌మిల్లు యజమానిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో జయసుధ, డీఎల్‌పీవో శంకర్‌నాయక్, తహసీల్దార్ దానయ్య, ఎంపీవో మహేశ్‌కుమార్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు అబ్దుల్‌రవూఫ్, రవిగౌడ్, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన రైస్‌మిల్లును కూల్చివేసిన అధికారులు

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రాత్మకం

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో మాదిగ ఉపకులాలు లబ్ధి పొందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి చేసిన పోరాటం వల్లనే ఈ చారిత్రాత్మక తీర్పును సుప్రీంకోర్టు ఇచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయంలో చూపిన చొరవ ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు.

# కేరళ బాధితులకు ఆర్థికసాయం అందించాలి

## –సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 3) ః కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. రాష్ట్రంలోని వయనాడ్‌లో భారీ వర్షాలకు జరిగిన ఆస్తి, ప్రాణ నష్ట వరద బాధితులకు అండగా శనివారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేరళ రాష్ట్రంలో భారీ వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, ప్రస్తుతం అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరద బాధితులకు చేయూతనందించాలని, తమవంతుగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి సత్తిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు వడ్ల మంజుల, షాబాద్, శంకర్‌పల్లి మండలాల కార్యదర్శులు నక్క జంగయ్య, సుదీర్, గీత పనివారాల సంఘం కార్యదర్శి కృష్ణాగౌడ్,సాయిలు, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లు నాటాలి

## –చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 3) ః ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీదర్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి గ్రామర్‌హై స్కూల్‌లో హరితహార కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.... పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే మొక్కలు నాటాలని సూచించారు. మానవ మనుగడకు మూలాధారమైన అడవులను కాపాడి వన్యప్రాణాలను సంరక్షించుకోవాలని తెలిపారు. అడవుల పెంపకంతో పాటు రహదారుల వెంట గ్రామీణ ప్రాంత వీధుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించుకోవాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ నల్లా నాయుడు మాట్లాడుతూ.... పర్యావరణ పరీరక్షణకు మొక్కలు నాటాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ వినోద్, ఏవోలు శివరాం, మహేందర్, ఉపాధ్యాయ బృందం, పీఈటీలు మల్లేష్, రాము, నవీన్, పోలీస్ సిబ్బంది ఆనంద్, దశరథ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పట్ల సంతోషం వ్యక్తం చేసిన టీడీపీ నాయకులు

### – చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : చెప్పులు కుట్టిన చేతులే చరిత్రను సృష్టించారని టీడీపీ నాయకులు సామ భూపాల్‌రెడ్డి అన్నారు. గత 2012 లో పాదయాత్ర సందర్భంగా అమరవాయి మీదుగా బూడిదపాడు గ్రామం మహబూబ్‌నగర్ జిల్లాలో హనుమంతు అనే వ్యక్తి చెప్పులు కుడుతున్నప్పుడు స్వయంగా చంద్రబాబునాయుడు చెప్పులు కుట్టి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత విభాగం అధ్యక్షుడు పోలంపల్లి అశోక్, ఉపాధ్యక్షులు జోగిందర్‌సింగ్, గోస్కొండ వెంకటేష్, కత్తి, నమోధనరావు, ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపల్లి రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీజీ నాయుడు, అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

- ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేఎల్ఆర్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ఎఫ్ఎఫ్ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎల్ఆర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అలాగే వచ్చే స్థానిక ఎన్నికలలో అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు గెలిచేటట్లు చూడాలన్నారు. వార్డు,వార్డున సమావేశాలు ఏర్పటుచేసి,వార్డు సమస్యలు తెలుసుకొని అవి పరిష్కారం అయ్యేందుకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ అధికారులతో అయ్యే సమస్యలను పరిష్కరించాలని, లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలు అందరూ సమిష్టి కృషితో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మాదిగల విజయం



## జల్ పల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుల విజయోత్సవ కార్యక్రమం

జల్‌పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ఈనెల 1న సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన తీర్పు మాదిగల విజయానికి సంకేతమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జల్ పల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు. ఎస్సీ వర్గీకరణ తీర్పుతో జల్ పల్లి గ్రామంలో యాంజల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోది, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహాజన నేత మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ ఏబిసిడి అంశంపై గత 30 సంవత్సరాల నుంచి అలుపెరగని పోరాటం చేయడంతోనే మాదిగ,మాదిగ ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ పొందగలిగామన్నారు. ఈ 30 ఏళ్ల ఉద్యమాన్ని తెల్ల షర్టు, నల్ల ప్యాంటు, నల్ల కండువా ధరించి ఉద్యమం నడిపిన ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఏబిసిడి ఎస్సి వర్గీకరణ విజయం మంద కృష్ణ మాదిగ, వారి కుటుంబ సభ్యులకు అంకితం అని జల్ పల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వై దేవేందర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై నరసింహ, గద్దల రవీందర్, వై దర్శన్, జి ఆర్ దానయ్య, జై సత్యం, శ్రీనివాస్, జామ యాదగిరి, వై మహేందర్, వై జంగయ్య, కే మహేందర్, గౌరిగే మల్లేష్, డి బాలరాజ్ గౌడ్, జగన్, యాదగిరి,నరసింహ,బాలరాజు, యాదగిరి, మంద నర్సింగ్, వై వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 2029లో బీజేపీదే అధికారం

## బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 3) ః తెలంగాణలో 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. బీజేపీలో కష్టపడ్డవారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, బూత్‌స్థాయి కమిటీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిందని, ప్రధాని మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో మభ్యపెడుతున్నారని, తెలంగాణలో పథకాల అమలుకు మోడీ ప్రభుత్వం రూ.9వేలకోట్ల అప్పు ఇచ్చిందని, ఆ అప్పుతోనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వానికి పట్టిన గతే 2028ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని, తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వామేనని దీమా వ్యక్తం చేశారు.

# అభ్యుదయనగర్ కాలనీకి మంచినీటి సరఫరా చేయాలి

## కార్పొరేటర్ నాగుల స్రవంతి నరేందర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అభ్యుదయనగర్ కాలనీలో ప్రజలకు సరిపోవు మంచినీటి సరఫరా చేయాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని కార్పోరేషన్ కార్పొరేటర్ నాగుల స్రవంతి నరేందర్ అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. బీజేఎంసీ 19 వ వార్డు పరిధిలోని అభ్యుదయనగర్ కాలనీలో ప్రజలు జలమండలి నుంచి నీటి సరఫరా కాక నివాసాలు బోరుబావిలో భూగర్భ జలాలు ఎండిపోయి నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు జలమం డలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య వివరించినా పట్టించుకోవ డం లేదని అసహనం వ్యక్తం చేశారు. గత వేసవిలో తమ సొంత నిధులతో ప్రతి ఇంటికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత వర్షాకాలం కావడంతో పుష్కలమైన మంచినీరు ఉన్నప్పటికీ జలమండలి అధికారులు నిర్లక్ష్యం కారణంగా సరైన పద్ధతిలో నీటి సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. అందుకే సమస్యను జలమండలి అధికారులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో జలమండలి కార్యాలయం ఎదుట దీక్షకు దిగినట్లు వివరించారు. ఇప్పటికైనా అ ధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

## ఆర్.నరేందర్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : మాదిగల రిజర్వేషన్ కు మద్దతు ఇచ్చిన దేశ ప్రధాని మోదీకి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు రామేశ్వరం నరేందర్ కృతజ్ఞ తలు తెలిపారు. మూడు దశాబ్ధాలుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటాలను చేశామని, కానీ తమకు ఏ రాజకీయ పార్టీ మద్దతు ఇచ్చి ఎస్సీ వర్గీకరణకు సహకరించలేదన్నారు. దేశ చరిత్రలోనే ఒక ప్రధాని స్థాయి నాయకుడు తమ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచి వర్గీకరణకు మద్దతు ఇవ్వడం తమ జాతి అందరి గుండెల్లో ఉంచుకుంటామని తెలిపారు.

# స్వచ్ఛ దనం -పచ్చదనం

● ఈ నెల 5 నుండి 9 వరకు గ్రామాలలో పకడ్బందీగా నిర్వహించాలి ● ప్రత్యేక అధికారి సత్తర్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః తాండూరు మండలంలో 'స్వచ్ఛదనం- పచ్చదనం' విజయవంతం చేయాలని, నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు కార్యక్రమంల నిర్వహించాలని తాండూరు మండల ప్రత్యేక అధికారి సత్తర్ పేర్కొన్నారు శనివారం తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామంలో రైతు వేదిక భవనములు వివిధ శాఖల అధికారులతో గ్రామాల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ వారీగా టీంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు ప్రభుత్వం సూచించిన మేరకు స్పష్టమైన ప్రణాళికతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 5వ తేదీకి ముందుగానే కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, వివరాలు తెలియజేసేలా ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు మొదలగు ప్రభుత్వ భవనాల గోడలపై పెయింటింగ్ చేయించాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో వ్యాసరచన పోటీలను నిర్వహించాలని గెలుపొందిన వారికి బహుమతులను అందించాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా చూడాలని, తడి పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కి తరలించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నిమ్మ, కరివేపాకు, బొప్పాయి, మునగచెట్లను నాటాలని సూచించారు. ఇంటింటికీ మొక్కలు పంచడంతో పాటు వారితో ఆ మొక్కలను నాటించాలన్నారు. 5వతేదీ నుంచి 9 వరకు నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు శానిటేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాలు జర గాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు వంటి వాటిని మనం వాడకుండా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రతిచోట స్వయం సహాయ బృందాలు తయారు చేసిన తినుబండారాలు, ఇతర ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రెయిన్ హార్వెస్టింగ్ చేపట్టాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు గుంతలను సక్రమంగా తీసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్,తాసిల్దార్ తారా సింగ్, డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్, ఏపీవో నరోత్తం రెడ్డి వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆశ వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# 41 అంశాల ఎజెండా ఏకగ్రీవం

● మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః 41 అంశాలతో కూడిన ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అలాగే మున్సిపల్ లోని వివిధ వార్డులలో ఉన్న సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడంతో పాటు పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య సమస్యలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. మున్సిపల్ సాధారణ సమావేశం అనంతరం చైర్ పర్సన్ చాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్ పర్సన్ మంజుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ మున్సిపల్‌ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పట్టణ అభివృద్ధి పట్ల సుదీర్ఘ సమయం చర్చించి సహకరించిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు అందరికీ చైర్ పర్సన్ గారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆగస్టు 5వ తారీఖు నుంచి ఆగస్టు 9వ తారీకు వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంని విజయవంతం చేయాలి

● ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ఎం. సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామాలలో అభివృద్ధిని సాధించగలుగుతామని ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ఎం. సుధీర్ పేర్కొన్నారు. శనివారం ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్ని గ్రామాలలో నీటి ట్యాంకులు శుభ్రం చేయడం మురుగు కాలువలు శుభ్రపరచడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు పరిసరాల పైన అవగాహన కల్పించినప్పుడే డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు సోకకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సమావేశాని రాని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సమస్త మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# పంచాయతీ రాజ్ డిఈ వెంకటరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ పొందిన అధికారులు వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని తాండూర్ డివిజన్ ఈఈ సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం తులసి గార్డెన్ లో తాండూర్, పెదేముల్ పంచాయతీ రాజ్ డిఈ వెంకట్రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాదేవి వెంకట్రావు దంపతులను తాండూర్ డివిజన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు సహా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఏఈ సత్యనారాయణ రెడ్డి, ఏఈ వికారాబాద్ ఉమేష్ కుమార్, డిఏవో తాండూర్ డివిజన్ రవికుమార్, డిఈ యాలాల్ కృష్ణ జోషి, కొడంగల్ డి సుదర్శన్ రావు, ఏఈలు సంతోష్ కుమార్, నందిని ప్రజా ప్రతినిధులు రవి గౌడ్, దారాసింగ్ కుమారుడు సాహిల్, కూతురు నేహా, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో గెస్ట్ అధ్యాపకుల కోసం ధరఖాస్తులు ఆహ్వానం

● జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో గెస్ట్ అధ్యాపకుల నియామకం కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. అభ్యర్థుల ఎంపికను కలెక్టర్ గారు చైర్మన్ గా గల కమిటీ పర్యవేక్షిస్తుందని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టు లో సాధించిన మెరిట్ ఆధారం గాఎంపిక జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తాండూర్ లో ఫిజిక్స్ ఉర్దూ మీడియం, కంప్యూటర్ సైన్స్(ఒకేషనల్ ) అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దేముల్ లో కెమిస్ట్రీ తెలుగు మీడియం పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. జిల్లా పరిషత్ బాయ్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో గల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారి కార్యాలయంలో ఈనెల 5 నుండి 7 వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ఇతర వివరాలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

# ఆడిటింగ్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు



ఆడిట్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3):
తెలంగాణ విద్యాశాఖ పాఠశాలలకు కేటాయించిన వివిధ పద్దుల కింద 2023-24 సంవత్సరానికి సంబంధించిన వివిధ రకాల గ్రాండ్స్‌ను ఎమ్మార్సీ కొడంగల్‌లో ఏర్పాటు చేసిన ఆడిటింగ్ కేంద్రంలో బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యాయులు తమ క్యాష్ బుక్‌లలో పొందుపర్చి సమాచారాన్ని వివిధ రకాల బిల్లుల ద్వారా ఆడిటింగ్ పూర్తి చేసుకున్నారు.

పాఠశాలలకు వివిధ పద్దుల కింద కాంపోసైట్ గ్రాండ్స్, స్పోర్ట్స్ యూనిఫామ్ స్టిచెస్ గ్రాండ్స్‌తో పాటు వివిధ రకాల గ్రాండ్స్‌ను పాఠశాలలకు వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరారం గోపాల్, మేరాజ్, శశిధర్, అనిల్‌కుమార్, శంకరప్ప, కేశవులు, రాజశేఖర్, రవీందర్‌గౌడ్, నారాయణ, భూదేవి, అంజురాథోడ్, రమాదేవి, పద్మ, కావేరి, లలిత, శోభారాణి, ఎమ్మార్సీ సిబ్బంది ఎండీ.గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణ అభివృద్ధి సాధిద్దాం..

● రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వార్డులకు నిధులు కేటాయింపు ● అభివృద్ధి కోసం ప్రతి కౌన్సిలర్ పాటు పడాలి ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే.

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 03)ః తాండూరు పట్టణ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరు కలిసిమెలిసి ఉంటూ ముందుకు సాగి అభివృద్ధిని సద్దిద్దాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన సాధారణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాల్టీ లో ఉన్న 36 వార్డులల్లో అభివృద్ధి జరిగేటట్టు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డుకు నిధులు కేటాయించాలని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం వర్షాకాలం సీసన్ కావడంతో అధికార యంత్రంగం, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మిగితా వార్డుల్లో కూడా అభివృద్ధి ని వేగవంతం చేయాలని ఆయన అన్నారు. తాండూరు మున్సిపాల్టీ కి ఇంకా అదనపు నిధులు తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో నాణ్యత పాటించాలని లేనిచో చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. కొన్ని వార్డులల్లో సరైన అభివృద్ధి జరగడం లేదని,నిధులు కేటాయింపు కూడా సరిగ్గా లేదని పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.జనసమితి పార్టీకి చెందిన కౌన్సిలర్ సోమశేకర్ మాట్లాడుతూ గతంలో మాదిరిగానే చైర్ పర్సన్ ప్రవర్తిస్తున్నారని ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని,అభివృద్ధి పై దృష్టి పెట్టడం లేదని,అడ్డంకులు సృష్టిస్తున్నదని ఆయన మండిపడ్డారు.మరికొందరు కౌన్సిలర్లు కూడా చైర్ పర్సన్ పై విమర్శలు చేశారు. చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ తాండూరు పట్టణ అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తున్నానని,అభివృద్దే తమ లక్ష్యం అని ఆమె వెల్లడించారు. ఎజెండా లో ప్రవేశపెట్టిన వివిధ అంశాలను కౌన్సిల్ ను ఆమోదించారు. ఇదిలా వుండగా అనంతరం మీడియా తో ఎమ్మెల్యే మాట్లాడారు. చిలుకవాగు పనులు కొనసాగుతున్నాయని,ఎన్ని అడ్డంకులు వచ్చిన చిలుకవాగు పనులు పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు తోపాటు వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.



# మా గ్రామాలను యాదాద్రిలో కలపొద్దు

● మచ్చేందర్ రెడ్డి ● మేడ్చల్ జిల్లాలోనే కొనసాగిం చాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత



ఘట్కేసర్ మేజర్ న్యూస్(ఆగస్టు,3) :మండలంలోనిఘట్కేసర్జిఅవుషాపూర్, అంకుషాపూర్, మాదారం గ్రామాలను యాదాద్రి భువనగిరి జిల్లాలో కలపొద్దని పంచాయతీరాజ్ మంత్రి సీతక్క(అనసూయ)ను ఘట్కేసర్ మండల బీజేపీ నాయకులు, గ్రామస్తులు కోరారు. శనివారం బీజేపీ నాయకుడు ఏనుగు మచ్చేందర్ రెడ్డి స్థానిక నాయకులతోకలిసి మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామాలను ఘట్కేసర్ మున్సిపాలిటీలో కలపాలని లేదంటే మండలాన్ని కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కక్షపూరిత రాజకీయాలకు తావు లేకుండాచూడాలని కోరినట్లు తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు మంత్రిసానుకూలంగా స్పందించి కలెక్టర్ కుఉత్తర్వులు జారీ చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మచ్చ సందీప్ నేత, కాసుల వెంకటేష్ గౌడ్, మహేష్, గుమ్మడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి వ్యతిరేకం కాదు..

## భూమికి, భూమి నష్టపరిహారం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్‌కు అప్పాయిపల్లి రైతుల వినతి



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న రైతులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): కొడంగల్ ప్రాంత అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో గల సర్వే నెం.19లో ప్రభుత్వం చేపట్టనున్న మెడికల్, పశువైద్య కళాశాలల ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోతున్న తమకు భూమికి భూమి, నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు వినతి పత్రం అందించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ అప్పాయిపల్లి రైతులతో సమావేశం నిర్వహించి భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు, 125 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. సర్వే నెం.19లో కొంత మంది రైతులు మాట్లాడుతూ నష్టపరిహారం పెంచి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య, కొత్తూర్ చంద్రయ్య, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రైతులు పకీరప్ప, అమృతప్ప, దుబ్బ బుగ్గప్ప, మల్లేశ్, నర్సప్ప, శానయ్యగౌడ్, రాజమ్మ, గ్రామస్థులు రాములుగౌడ్, శివకుమార్, కిషన్‌సింగ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు నమోదు

● జిల్లా ఎస్పి కే. నారాయణ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి కె. నారాయణ రెడ్డి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03)ః జిల్లాలో విద్యార్థులకు ఇబ్బంది కల్గించిన, ర్యాగింగ్ చేసిన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలో పని చేస్తున్నా షీ టీం, భరోసా సెంటర్ మరియు కళాజాత బృందం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు అందరు అవగాహనా కార్యక్రమాలలో పాల్గొని ఎవరైన మహిళలను, బాలికలను ఇబ్బందులకు గురిచేస్తే తమ కోసం షీ అధికారులు ఉన్నారని ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయితే భరోసా అధికారులు ఉన్నారనే విషయాన్నీ జిల్లాలోని ప్రతి గ్రామ గ్రామా ప్రజలకు తెలియజేసే విధంగా అవగాహనా కల్పించాలన్నారు. ఎవరైనా ఏదైనా ఇబ్బందులకు గురి అయినా వెంటనే పోలీస్ అధికారులకు గాని, షీ టీం, భరోసా అధికారులకు గాని తెలియజెస్తే వారి వివరాలు కూడా గొప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎవరైనా ఆడపిల్లల జోలికి వెళితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్, డిఎస్‌పి ప్రశాంత్ రెడ్డి, షీ టీం, భరోసా మరియు కళాజాత బృందం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ విభాగాల అధికారులు

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అధికారిణి వెంకటేశ్వరమ్మ, జిల్లా కో ఆర్డినేటర్ హర్షిత్‌రెడ్డి బాలింత మహిళలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యకరంగా ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు నవజాత శిశువులను అంటువ్యాధుల నుంచి రక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు మంజుల, జయశ్రీ, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొమ్మరాసిపెటలో జోరుగా అక్రమ మట్టి దందా

## పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు



శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు,3): శామీర్ పేట మండలంలోని బొమ్మరాసి పేట గ్రామపంచాయతీ పరిధిలోని లియోనియా రిసార్ట్ అనుకోని ఉన్న గ్రీన్ లీఫ్ వెంచర్లో యదేచ్ఛగా పట్టపగలే ఎర్ర మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఎక్కడబడితే అక్కడ ఇష్టానుసారంగా చెరువు, కుంటలలో అడ్డు అదుపు లేకుండా తవ్వకాలు చేస్తూ లక్షల రూపాయల జేబులో వేసుకుంటున్నారు. అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే తప్ప వెంచర్లో మట్టి రవాణా జరుగుతున్న అక్రమ తవ్వకాల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని సర్వత్రా విమర్శలు వినబడుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వేస్తున్నారు.గత రెండు రోజుల క్రితం నుంచి 20 లారీల్లో పట్టపగలే నిర్భయంగా బొమ్మ రాసిపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శివారు వెంచరల్లో నుండి హిటాచితో మట్టిని తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. ఇంత బహిరంగంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న అధికారులు మాత్రం స్థానికులు ఫిర్యాదులు చేస్తే తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదు. అధికారుల కను సన్నలోనే ఇట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అంటూ స్థానికుల నుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎర్ర మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# స్వచ్ఛదనం -పచ్చదనం జయప్రదం చేయండి

## ● మండల ప్రత్యేక అధికారి వీరభద్ర రావు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్ట్ 02):
బషీరాబాద్ మండలంలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి. అన్నారు.నవద్గీ రైతు వేదిక భవనంలోని మండల ప్రత్యేక అధికారి విర భద్రా రావు, మండల స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై శనివారం మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, వై వెంకటేశం ఎంపీడీవో యాదయ్య,ఇంచార్జ్ ఎంపీఒ, చారి గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి విర భద్రా రావు, పారిశుద్ధ్యం మెరుగుపర్చడం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా మండలంలోని గ్రామాలు వార్డులలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఆగస్టు 5న గ్రామాలు,వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని యువకులతో పౌరులతో కలిసి ప్రారంభించాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీవోలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్పెషల్ ఆఫీసర్లు వారికి సబంధించిన మండలాలు, వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ హాస్టళ్లను ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత, తాగునీటి వసతి, వంట శాలలను పరిశీలన చేపట్టడం జరుగుతుందన్నారు. ఆగస్టు 6న తాగునీరు, వర్షపు నీటి సంరక్షణ, ఆగస్టు 7న కాలువలు, నీరు



నిలిచిన ప్రాంతాలు, గుంతలను పూడ్చడం వంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఆగస్టు 8న ఆరోగ్యం, వీధి కుకల బెడదపై దృష్టి పెట్టాలని, ఆగస్టు 9న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పెద్ద ఎత్తున మొకలు నాటాలని, ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాల్లో చనిపోయిన మొకలను తొలగించి వాటి స్థానంలో కొత్త మొకలు నాటి సంరక్షించాలన్నారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.ప్రతి రోజూ ట్యాంకులను శుభ్రపర్చి క్లోరినేషన్ చేసి వ్యాధులు ప్రబలకుండా స్వచ్ఛమైన తాగునీటిని అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అందరు అధికారులు భాగస్వాములు కావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ విజయ్ కుమారి, జూనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్, సీనియర్ అసిస్టెంట్ చారి, సంబంధిత శాఖల అధికారులు కార్యదర్శులు, ఎనర్జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారం

## ● ఐసిజిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి



తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి

కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 03): కోటిపల్లి మండలంలోని బుగ్గాపూర్ గ్రామంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవాలును వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియ జేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ముఖ్యంగా ముర్రుపాలు తాగించడం వల్ల రోగ నిరోధక శక్తి బిడ్డకు పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుందని చెప్పారు. బిడ్డకు రెండేళ్ల వరకు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు తల్లికి ఎంతో శ్రేయస్కారమని తెలిపారు. తల్లులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయని, బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అన్నారు. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని సూచించారు. తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయని, అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో హేమలత, అంగన్వాడి టీచర్ పారిజాత, ఆశ కార్యకర్తలు సుమిత్ర, శోభా పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం ప్రణాళికతో నిర్వహించాలి

## ● ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో



సమావేశానికి హాజరైన కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు

కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03)స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రణాళికతో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను అమలుచేయాలని కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో స్వచ్ఛదనం-పచ్చదనంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మొలుగూరి వెంకయ్య,కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్, చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులు, ఎంఈవో హబీబ్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఆగస్టు 5నుంచి 9వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కింద గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్‌ను పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనం కింద పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం,గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలుచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. దోమల నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వఉండకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారంచేయాలని, అదేవిధంగా మురికి కాలువలు ఉన్న ప్రాంతాల్లో దోమలు రాకుండా ఆయిల్‌బాల్స్ వేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి ఎమ్మార్వోగా కే. శ్రీనివాస్

## ● డిప్యూటీ తహసిల్దార్‌గా ఎండి యూనిస్



నూతన తాసిల్దార్‌గా కే శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దారుగా ఎండి యూనూస్‌లు

కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 03):
ఇదివరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవోగా పనిచేసి కోటపల్లి మండల నూతన తాసిల్దారుగా కే శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దారుగా ఎండి యూనూస్ లు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా పద్ధతులు చేపట్టిన తాసిల్దార్ మాట్లాడుతూ... రైతులకు సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు.

# దుద్యాల మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



కడా ప్రత్యేకాధికారికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): దుద్యాల మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ నాయకులు మడిగె శ్రీనివాస్, శాసం వెంకటయ్య, బసప్ప కోరారు. శనివారం కొడంగల్‌లో కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, పశువైద్య శాల, గ్రంథాలయం, దుద్యాల్ నుంచి కోస్గి, కొడంగల్‌తో పాటు జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. దుద్యాల గేటు దగ్గర ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా స్టాప్ సౌకర్యం, షాదీఖానా, కమ్యూనిటీ భవనాల ఏర్పాటు, మల్లికార్జున దేవాలయం దగ్గర కల్యాణ మండపం, బీసీ, ఎస్సీల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు, మినీ స్టేడియం, అంగన్‌వాడీ భవనాలు, మండల మహిళా సమాఖ్య భవనం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని పూర్తి చేయడం, శిథిలావస్థలో పంచాయతీ భవనం స్థానంలో నూతన భవనం, ఆయుర్వేదిక్ ఆసుపత్రి భవనం, గోపెమ్మ చెరువును మినీ ట్యాంకు బండ్‌గా ఏర్పాటు చేయడం, దుద్యాల గేటు దగ్గర హైవేకు ఇరువైపులా డ్రైనేజీ, దుద్యాల గ్రామ ఆవాస తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు, ఎస్‌బీఐ బ్యాంకు, కుదురుమళ్ల నుంచి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు

## ● రైతులకు సరైన నీరు లేక వ్యవసాయం అస్థవ్యస్థం



గోవర్ధన్

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కరెంట్ కష్టాలు తప్పడం లేదని దోమ మండల బిసి సంక్షేమ అధ్యక్షులు మ్యాకల గోవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇరవై నాలుగు గంటలు ఇచ్చి రైతుల పక్షపాతీగా నిలిచారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్టంలో రెండు ఎకరాల భూమికి కరెంట్ సరిగా లేక నీరు అందించలేక పోతున్నామన్నారు. అదే విధంగా దోమ మండల పరిధిలోని గ్రామాలలో లూప్ లైన్ ఉన్నాయి..మహా ప్రభో అని అధికారులకు సమాచారం అందిస్తే పట్టించు కునే నాథుడే కరువయ్యాడన్నారు. దోమ మండల ఏఈ కు సామాన్య మండల వాసులు ఎన్ని మార్లు ఫోన్ చేసిన కూడా స్పందించరని, దిర్సంపల్లి, అయినాపూర్ గ్రామాల కరెంట్ ఫీడర్ ఒకటే కావడం వలన ఏ గ్రామంలో సమస్య ఉన్న రెండు గ్రామాలకు కరెంట్ పోతున్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ప్రజలకు,రైతులకు రైతాంగానికి మెరుగు పర్చేలా చర్యలు తీసుకోవాలని గోవర్ధన్ పత్రికా ముఖంగా తెలిపారు.

# పేదరికం నుండి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్‌గా మండల వాసి



నరేష్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గా కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన నరేష్ కుమార్ ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితే తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గుండుమల్ల దేవమ్మ, వెంకటయ్య ద్వితీయ కుమారుడు నరేష్ కుమార్ 1వ తరగతి నుండి డిప్లమో వరకు గవర్నమెంట్ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. జవహర్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ రామంతపూర్ లో పాలిటెక్నిక్ పూర్తి చేశాడు. అనురాగ్ యూనివర్సిటీ ఘట్కేసర్ బీటెక్ పూర్తి చేసిన నరేష్ ఇటీవలే టీఎస్పీఎస్సీ మే 22, 23న నిర్వహించగా పరీక్ష ఫలితాలు ఆగస్టు2న రావడంతో ఫలితాలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ గెజిటెడ్‌గా ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఉద్యోగం రావడం జరిగింది. దీంతో మండల నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ముర్రుపాలు అమృతం లాంటివి

## కీసరలో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

కీసర,మేజర్ న్యూస్:
వారంరోజులపాటు జరిగే తల్లిపాల వారోత్సవాలు కీసరలో ప్రారంభమైన్నాయి. తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అంగన్వాడీ, ఆశా వర్కర్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతి రాజ్ శాఖల సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు) బిడ్డకు అమృతంలాంటివి అని వివరించారు. తల్లి పాలతో సంపూర్ణ ఆహారం అని వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు. పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయని ముఖ్యంగా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి కర్రె గంగన్న, అంగన్వాడీ టీచర్లు, ఏఎంఎం ఆశలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ప్రజాసేవకుడు హరిశంకర్ రెడ్డి

## • పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



రక్తదానం చేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ః ప్రజాసేవకుడు కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి అని పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాసేవకు నిరంతరం పరితపించే పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసానికి చేరుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కరల్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీతో పాటు మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు గ్రీన్ మ్యాట్ ని అందించారు. అనంతరం హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ నాపట్ల అభిమానం కొనసాగాలని కాలనీవాసులకు ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని అన్నారు. జన్మదిన శుభాకాం క్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు అభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యనాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పోరేటర్ హరిశంకర్ రెడ్డి

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

## • ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వై.రాములు
## • ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03)ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు వై.రాములు, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణతో షెడ్యూల్ కులాల లోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ నుండి ఏ సమాచారం వచ్చిన మేము ముందుండి పని చేసాము అన్నారు. అందులో భాగంగానే మందకృష్ణ పిలుపుమేరకు బెంగళూరులోని అంబేద్కర్ భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా కులకచర్ల మండల తరపు నుండి పెద్ద సంఖ్యలో వెళ్లామని గుర్తు చేశారు. ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ఏడుగురి ధర్మాసనంలో ఒకే విధంగా సానుకూలంగా తీర్పు ఇవ్వటం చాలా హర్షనీయం అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కు సహకరించిన నాయకులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత అవసరం

## • మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి

దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 03)ః సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పట్ల జాగ్రత అవసరం అని సిబ్బందికి దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి సూచించారు. శనివారం దోమ గ్రామ పంచాయతీ లో జరిగిన గ్రామ సభలో మాట్లాడారు డ్రైనేజీ చెత్త సేకరణ విధిగా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున నిర్మూలనకు చర్యలు తిస్కోవలని అందుకు వ్యక్తుల వారీగా ఆర్థిక సహాయం కొరుదామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి అన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను డైరెక్టర్ జకటి వెంకటయ్య బంగ్లా యాదయ్య గౌడ్ పంచాయతీ దృష్టికి తెచ్చారు. స్మశాన వాటిక ప్రారంభించి నూతన గ్రామ పంచాయతీ మహిళ భవనాల నిర్మాణాల విషయం చర్చకు వచ్చింది రెవెన్యూ ద్వారా నక్ష తో గ్రామ కంట భూముల్లో ప్రభుత్వ భవనాలను నిర్మించేలా చూడాలని రమేష్ గౌడ్ అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే పారిశుధ్యం – పచ్చదనం కార్యక్రమం గురించి పంచాయతీ కార్యదర్శి చెంద్ర శేకర్ వివరించారు. పంచాయతీ కి వచ్చే ఆదాయంతో ముందుగా పారిశుధ్య పంచాయతీ సిబ్బంది వేతనాలు ట్రాక్టర్ డిసిల్ విది దీపాల నిర్వహణ వంటి వాటికి వాడుకోవాలని మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమములో మహిళ సంగం అధ్యక్షులు జ్యోతి గ్రామ పెద్దలు ప్రజలు అంగన్వాడీ ఆశ కార్యకర్తలు ఐకేపీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

## • కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్



ఆలోనిపల్లి శ్రీనివాస్, 4వ వార్డు కౌన్సిలర్

షాద్నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ప్రస్తుత వర్షాకాల సీజన్లో పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని షాద్నగర్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ ఆలోనిపల్లి శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్ సూచనల మేరకు వార్డులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు స్నానం చేయాలని, ఉతికిన బట్టలు వేసుకోవాలన్నారు. అన్నం తినే ముందు చేతులను సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఇంటిని పరిశుభ్రంగా పెట్టుకున్నట్లే పాఠశాలను, తరగతి గదిని శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చిత్తు కాగితాలు వేయవద్దని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నతమైన లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్సింగ్, ఉపాధ్యాయులు మల్లయ్య, కాలనీవాసులు వెంకటేష్, శ్రీరాంరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం..పచ్చదనంను విజయవంతం చేయాలి

## – మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



షాద్నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్ వెంకన్న, వైస్ చైర్మన్ నటరాజ్లతో కలిసి స్వచ్ఛదనం– పచ్చదనంపై కౌన్సిలర్లు, అధికారులకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5 నుంచి 9వ తేది వరకు ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. మొదటి రోజు స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాలు, యువతను, వార్డు కమిటీ సభ్యులను భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు. 5వతేదిన స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు, వార్డు కమిటీ సభ్యులతో సమావేశంతో పాటు ర్యాలీ నిర్వహించాలని అన్నారు. 6వ తేదిన తాగునీరు, వర్షపు నీటి సంరక్షణ గురించి అవగాహన, 7వ తేదిన కాలువలు, నీరు నిల్వ ప్రాంతాలలో గుంతలు పూడ్చడం, 8వ తేదిన ఆరోగ్యం, వీధి కుక్కల సమస్యలు, 9వ తేదిన ప్రభుత్వ సంస్థలు, స్థలాలను పరిశుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. మున్సిపాలిటీలో స్వచ్ఛదనం–పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం – పచ్చదనాన్ని పకడ్బందీగా నిర్వహించాలి – ప్రత్యేకాధికారి రామారావు




మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రామారావు

షాద్నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనాన్ని కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, జయప్రదం చేయాలని ఫరూఖ్నగర్ మండల ప్రత్యేకాధికారి రామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 5నుంచి 9వరకు ఆయా కార్యక్రమాలు కొనసాగుతాయని, 5న స్వచ్ఛదనం – పచ్చదనం, 6న త్రాగునీరు, వర్షపు నీటి సంరక్షణ, 7న అండర్డ్రైనేజీలు, గుంతలు పూడ్చడం, మట్టి కాల్వలు తీయడం, 8న ఆరోగ్యం, వీధి కుక్కల బెడదపై దృష్టి పెట్టడం, 9న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రాజకీయ పార్టీల నేతలు, ప్రజలను భాగస్వాములను చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సిలాల్, ఆయాశాఖల అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## - కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక ఆధికారిణి పద్మజ్యోతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03):విద్యార్థినులంతా విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమనగల్లు కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక ఆధికారిణి పద్మజ్యోతి సూచించారు. చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినీలచే బాలసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీలే గెస్ట్‌లుగా, డిఇఓగా , ఎంఇఓగా, ప్రత్యేకాధికారిణిగా వ్యవహరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. అదేవిధంగా విద్యార్థినీలు చేసిన నృత్యాలు, పాటలు, ఉపన్యాసంతో పాటు పొడుపుకథలు , స్టోరీ టెల్లింగ్ వంటివి బాలసభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి పద్మజ్యోతి మాట్లాడుతూ బాలసభలో ప్రతిభచూపిన విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి సరిత, వాలీంటీర్ కవిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఎం.పి మల్లు రవికి శుభాకాంక్షల వెల్లువ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): పార్లమెంటరి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులుగా ఎంపికైన నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవిని శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంధాలయసంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా హైద్రాబాద్ సెక్రిటేరియట్‌లోని మంత్రి జూపల్లి కృష్ణారావు చాంబర్‌లో ఎంపి మల్లు రవిని కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వస్పుల జంగయ్య మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజాసేవకు పాటుపడే ఎంపి డాక్టర్ మల్లు రవి రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఎంపిని సత్కరించిన వారిలో ఆమనగల్లు మాజీ వైస్ ఎంపిపి నిట్ట నారాయణ, నాయకులు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నట్లు వస్పుల వివరించారు.

# ఆటోను కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03):ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని పెంటతాండ గేట్ వద్ద హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందినట్లు ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం ఆమనగల్లు మండలం సీతారాంనగర్‌తాండ గ్రామపంచాయతి పరిధిలోని పులిగోనిపల్లి తాండకు చెందిన బానావత్ రమేష్ (40) అనే వ్యక్తి టిజి05టి1521 నంబర్ గల తన ఆటోలో పులిగోనిపల్లి తాండకు వెళ్తుండగా ఎదురుగా హైద్రాబాద్ నుండి శ్రీశైలం వైపు వెళ్తున్న టిఎస్07జెబి2607 నంబర్ గల కారు డ్రైవర్ అజాగ్రత్తగా , వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టగా ఆటోలో వెళ్తున్న రమేష్ తల, శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్..ఐ వెంకటేష్ తెలిపారు. ఈమేరకు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కల్వకుర్తి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ వెల్లడించారు. కాగా మృతుడు రమేష్‌కు భార్య సీత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఈనెల 5నుండి 9వరకు చేపట్టే కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, గ్రామస్థాయి అధికారులంతా పాల్గొనాలి : ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి కోరారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ కుసుమమాధూరి ఆధ్వర్యంలో ఎం.ఈ.ఓ. సర్ధార్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వసంత, వైద్యాధికారి మంజుల దేవి, ఏపియం వెంకట్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శిలతో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ నెల 5 నుండి 9వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం చేపట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంతో ప్రతి గ్రామం పారిశుధ్యంతో పాటు పచ్చదనం పెంపుకు మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించినట్లు ఆమె వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో గ్రామాల రూపు రేఖలు మారేలా గ్రామస్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలంతా సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కోరారు. ఈ నెల 5న గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు, యువతతో సమావేశము నిర్వహించి వారితో గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలన్నారు. 6న ప్రతీ గ్రామంలో ఉన్న త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినైజేషన్ చేపట్టాలని, 7న రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమం, 8న వైద్యాధికారులతో కలసి డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, 9న ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేయించాలని, అదేవిదంగా వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటాలని ఆమె సూచించారు. ఆమనగల్లు మండలంతో పాటు మున్సిపాలిటిలో చేపట్టే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు, ఆశావర్కర్లు, మహిళా సంఘాల సభ్యురాండ్లు, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉన్నోడికి ఒక న్యాయం..లేనోనికి ఇంకో న్యాయమా..!

- ★ మున్సిపల్ కమిషనర్ తీరు మారాలి
- ★ అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మిస్తే రెండో అంతస్తుకు అనుమతులు లేవనడమేంటి
- ★ అధికారులు కావాలనే పేదలను ఇబ్బందులు పెడుతున్నారు
- ★ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్‌ముదిరాజ్ ఆవేదన



కొత్తూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారడం లేదని కొత్తూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరులో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మించుకున్న పేదలు ఇప్పుడు రెండో అంతస్తు నిర్మించుకుంటుంటే మున్సిపల్ కమిషనర్ అనుమతులు లేవని అట్టి నిర్మాణాలను ఆపుతున్నారని ఆయన పేర్కొన్నారు.పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారుల తీరు సమంజసంగా లేదని ఆయన విమర్శించారు.అనేక మంది అనుమతులు లేకుండ కూడ భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ పేదల ఇండ్ల నిర్మాణాలకు మాత్రం అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అసైన్డ్ భూముల్లో ఇల్లు నిర్మిస్తున్నా పట్టించుకోని అధికారులు పేదల విషయంలోకి వచ్చేసరికి అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాపోయారు. మున్సిపల్ కమిషనర్ పేదల పట్ల పక్షపాత ధోరణి చూపిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులు వెంటనే తీరు మార్చుకోవాలని దేవేందర్ ముదిరాజ్ కోరారు.పేదల పట్ల మున్సిపల్ కమిషనర్ తీరు మారకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# భావి తరానికి మేటి నాయకులను తయారు చేసేందుకు ఈ షర్మనీ



బాలాపూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : జిల్లెలగూడలో జరిగిన స్కూల్ కౌన్సిల్ కౌన్సిలింగ్ షర్మనీ ఎంతో ఉత్సాహంగా జరిగింది. బావి తరానికి కావలసిన నాయకులను తయారు చేయడానికి పాఠశాలల్లో విద్యార్థులు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో విజయం పొందిన విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చి వాళ్ళని స్కూల్ నుండే లీడర్లుగా ఎలా ఎన్నుకోబడతారు ఎన్నుకోబడ్డ లీడర్స్ ఎలా సేవ చేయాలో నేర్పించడం జరిగింది. ఇలాంటి లీడర్షిప్ కి ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... లార్డ్స్ పాఠశాలలో చదువుతోపాటు జీవితం లో మనం ఎలా ఎదగాలి అనే పాఠం కూడా నేర్పుతామని తెలిపారు. నేటి తరంలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంజనీర్లు డాక్టర్లుగా చూడాలనుకుంటున్నారు. ఎవరు కూడా తమ పిల్లల్ని రాజకీయ నాయకులుగా టీచర్లుగా చూడాలనుకోవడం లేదు. ఇది ఎంతో బాధాకరంగా ఉంది అందుకే లార్డ్స్ హై స్కూల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని కాబోయే పౌరులుగా తీర్చే దిగడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. సంస్థ వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని అందుకనే లార్డ్స్ హైస్కూల్లో జరిగే ప్రతి సీసీఏ యాక్టివిటీ విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడేలా ఉంటుందని అన్నారు. సంస్థ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ... ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేయడంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ అందవేసిన చెయ్యి అని ఈ కార్యక్రమం చేయడానికి ప్రిన్సిపల్ టీచర్లు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్ ప్రిన్సిపల్ మరియన్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి రైతు సేవా సహకార సంఘాలు కృషి

### టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : రైతుల అభ్యున్నతికి రైతు సేవా సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో పాలక వర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సంఘం నూతన సభ్యులుగా 50 మందిని చేర్చుకో వడం జరిగిందని తెలిపారు.18 మంది రైతులకు కోటి 39 లక్షల రూపాయలను అప్పుగా మంజూరు చేశామని, రైతుల అభివృద్ధికి రైతు సేవా సహకార సంఘాలు సబ్సిడీలో వ్యవసాయ యంత్రాలు అందజేస్తు న్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవ రెడ్డి, కుతాడి నర్సింగ్ రావు, వంగేటి లక్ష్మా రెడ్డి, కొండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణ రెడ్డి, సామ సత్య నారాయణ రెడ్డి, వై.రాందాస్ పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

## శ్రీరామ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30సంవత్సరాల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని యంజల అర్జున్ మాదిగ అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో శ్రీరామ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు, పెద్దలు స్వీట్లు పంచుకొని, బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకురాలు జి సంధ్య,చల్ల భద్రమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజల నరసింహ, గద్దల రవీందర్, రావుల గళ్ళ యాదగిరి, గుండ్రపల్లి దానయ్య, కొండపల్లి బాలరాజ్, చెన్నం రాజేష్, శ్రీనివాస్, నరసింహులు, మల్లేష్, రేణుక, హరి ప్రసాద్, చెన్నం శివకుమార్, కవిత, జయ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

## – వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఫ్రాంక్లి టెంపుల్, ఇండియా రౌండ్ టేబుల్ వారి సహకారంతో అదనంగా నిర్మించిన తరగతి గదులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతుగా చొరవ చూపుతామని వివరించారు. పాఠశాలల అభివృద్ధికి ముందుకు వచ్చే వారికి అండగా ఉంటామన్నారు. వారికి తమ సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని వివరించారు. పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన సదరు సంస్థల ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ గౌరగ్గ గర్గ్ రౌండ్ టేబుల్ శ్రీనివాస్, ఆశీష్ భట్టచార్య, అజయ్ ముదాలి, నాగలక్ష్మి, హరీష్ సేతు, హై స్కూల్ ప్రిన్సిపల్ అలువేలు ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్.యాదగిరి, ఆర్.విశ్వనాథ స్కూల్ చైర్మెన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు టీచర్స్, సానిటైజర్ సూపర్‌వైజర్ మహిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందనం- పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి



బాలాపూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం లో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ కమిషనర్ రఘు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు మహిళలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంను విజయవంతం చేయండి

## మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి.



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఆగస్టు 03) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంను అన్ని వార్డులలో ప్రారంభిస్తునట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం నిర్ధారించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందన్నారు. స్థానిక నాయకులు, ఎస్. హెచ్. జి యూత్ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వీధి కుక్కల బెడద, సీజనల్ వ్యాధులపై ఐఇసి క్యాంపియన్ నిర్వహించాలని అన్నారు.పాఠశాలలో పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించాలని అన్నారు. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, పారిశుద్ధ్య వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ పరికరాలను అమర్చడం జరుగుతుందన్నారు.మురికినీరు నిల్వ ఉన్నచోట దోమల వృద్ధిని నివారించటానికి ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నామని తెలిపారు. వన మహోత్సవం ద్వారా మొక్కల నాటడం, పుర భూములకు జియో ట్యాగింగ్, వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్లు, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ ఓ శ్రీనివాసులు, డి.ఈ సత్య నారాయణ, ఏ.ఈ బిక్షపతి, ప్రవీణ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్ ఇండ్లు కేటాయించాలి

## – సిపిఎం మండల కార్యదర్శి బీస సాయిబాబా



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : నందిగామ మండలంలో ఇండ్లులేని నిరుపేదలందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి బీస సాయిబాబా కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సరైన నివాసాలు లేక పేదల కుటుంబాలు అవస్థలు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నందిగామ మండల కేంద్రంలో నిరుపేదలకు కేటాయించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లు వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని నందిగామ డిప్యూటీ తాహసిల్దార్‌కు సిపిఎం మండల కార్యదర్శి బీస.సాయిబాబా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయబాబా మాట్లాడుతూ వర్షాలు రావడంతో ఇండ్లు లేని నిరుపేదలు జీవించడం కష్టతరమైందని, ప్రభుత్వం, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి వెంటనే పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసినవారిలో స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ బాలాచారి దుర్మరణం

★ సిద్ధాపూర్ 11కేవీ వద్ద మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్

★ కరెంట్ ఎలా సరాఫరా అయిందో అర్థం కాని పరిస్థితి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): కొత్తూరు మండలం సిద్ధాపూర్ 11 కె.వి ఉపకేంద్రం వద్ద విద్యుత్ మరమత్తు పనులు చేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై మండలంలోని కోడిచెర్ల గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మెన్ బాలాచారి దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిత్యం పనులు చేస్తున్న సిబ్బంది ఎల్ సి తీసుకోకపోవడం ఏమిటని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. సిద్ధాపూర్ 11కెవి ఉపకేంద్రం వద్ద మరమ్మత్తు పనులు చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ ప్రవహించడంతో మరమ్మత్తు పనుల్లో ఉండి గమనించని జూనియర్ లైన్‌మెన్ బాలచారి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఆయన మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఇదిలా ఉండగా మరమ్మత్తు పనులు చేస్తుండగా విద్యుత్ సరఫరా ఎలా జరిగిందో అధికారులకే తెలియాలని జెఎల్‌ఎమ్ బాలాచారి మృతి పట్ల స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి జెఎల్‌ఎమ్ బాలాచారి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

★ ఇబ్రాహింపట్నం డిఫో మేనేజర్ నర్సప్ప

★ బస్సును ప్రారంభించడంతో హర్షం వ్యక్తం చేసిన అగర్‌మియాగూడ గ్రామస్తులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రాహింపట్నం డిఫో మేనేజర్ నర్సప్ప తెలిపారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామ ప్రజలు గ్రామానికి బస్సు వచ్చే విధంగా కృషి చేయాలని కోరడంతో శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... ప్రజల సౌలభ్యం కోసమే పని చేస్తామని, ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రజల కోరిక మేరకు కందుకూరు మండలంలోని పలు గ్రామాలకు బస్సులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 6:30 గంటలకు ఇబ్రాహింపట్నం నుండి బయలు దేరి ఎలిమినేడు, మాదాపూర్, తిమ్మాపూర్ వయా అగర్‌మియా గూడ లేమూర్‌కు 7:20 గంటలకు చేరకుంటుందని, సాయంత్రం 6:20 గంటలకు బయలు దేరి రాత్రి 7:10 గంటలకు లేమూర్‌కు వస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సు అగర్‌మియాగూడ గ్రామం నుండి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, డిఫో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్,మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, సీహెచ్.రవిందర్, పాండు, గణేష్, పెద్దిరాజు, దశరథ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 04 ఆగస్టు 2024

## ఘనంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం మున్సిపల్ పరిధిలోని కె.కె రెడ్డి గార్డెన్ లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు ఉచిత కంటి వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు .ఈ వేడుకకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై హరిత ధనరాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య – కేసు నమోదు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ఈనెల 2న 37యేండ్ల వయసుగల ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జాకారం మహేష్(37) అనే వ్యక్తి ఈనెల 2న మధ్యాహ్నం 3గంటల సమయంలో ఇంటి పైకప్పు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. గమనించిన మృతుడి భార్య జాకారం మాధవి శనివారం నందిగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వివరించారు.

## 'స్వచ్ఛదనం – పచ్చదనం' విజయవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారి సుభాషిణి



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి సుభాషిణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధీ హామీ సిబ్బందికి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సుభాషిణి మాట్లాడుతూ... పారిశుద్ధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రేపటి నుండి ఈనెల 9 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాల శంకర్, తహసీల్దార్ ఎంవిఎస్ ప్రసాద్ , ఎంపీవో ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి జ్యోతిశ్రీ , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించండి

### వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జల్ పల్లి మున్సిపాలిటీని పచ్చదనంగా పెంపొందించాలని కమిషనర్ వాణిరెడ్డి కోరారు.75వ వన మహోత్సవంలో భాగంగా శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీ గ్రీన్ సిటీలో కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ,ఏనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్ తో కలిసి కమిషనర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలన్నారు. అంతేకాకుండా నాటిన మొక్కలను సంరక్షించే విధంగా కృషి చేయాలన్నారు.నాటిన ప్రతి మొక్క చెట్టుగా మారి మానవ జీవన మనుగడకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సుధీర్, మున్సిపల్ ఏఈ ఇస్రాత్ ఆయిషా,టౌన్ ప్లానింగ్ అధికారిని హబీబ్ హన్నిస్సా, వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్ రెడ్డి, భానుచందర్, రతన్, శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు శ్రేయస్కరం : ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ పౌష్టికాహారం లభించి ఆరోగ్యంగా ఎదిగేందుకు ఉపకరిస్తుందని ఐసిడిఎస్ ఆర్కపల్లి క్లస్టర్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు పోత పాలు కాకుండ తల్లిపాలే తాగించేలా బాలింతలంతా ప్రత్యేక శ్రద్ధచూపాలని ఆమె సూచించారు. మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి సూపర్‌వైజర్ పద్మ హాజరయ్యారు. ఈసందర్భంగా తల్లిపాలతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగి చురుకుగా వుంటాడని తెలిపారు. తల్లిపాలు పట్టడం ద్వారా తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వంటి జబ్బులు రావని తెలిపారు. అదేవిధంగా తల్లి తన శిశువుకు పాలు ఇవ్వడం వలన తల్లి మళ్ళీ గర్భం దాలేచందుకు బిడ్డకు బిడ్డకు మధ్య గ్యాప్ పెరుగుతుందన్నారు. అనంతరం 6నెలలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమణ, ఆయా పద్మ, ఏఎన్ఎమ్ శాంతమ్మ, ఆశా కార్యకర్త ముత్యాలు, మహిళలు పాల్గొన్నారు.

## కళాకారుల కుటుంబాలలో వెలుగులు నింపిన సీఎం రేవంత్

### సాంస్కృతిక సారథి కళాకారుల బృందం నాయకుడు అనిల్‌కుమార్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) : పీఆర్‌సీ అమలు పరిచి సీఎం రేవంత్‌రెడ్డి కళాకారుల కుటుంబాలలో వెలుగులు నింపారని తెలంగాణ సాంస్కృతిక రంగారెడ్డి జిల్లా కళాకారుల బృందం నాయకుడు అన్నిమల్లే అనిల్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో... తెలంగాణ ఉద్యమ సమయంలో కళాకారులు తమ ఆటపాటల ద్వారా తెలంగాణ సాధనకు తమ వంతు సహకారం అందించారన్నారు. అలాంటి కళాకారుల జీవన స్థితిగతులు మెరుగుపడేందుకు అందరి ఉద్యోగులతో పాటు కళాకారుల ఉద్యోగులకు పీఆర్‌సీ ప్రకటించడంతో 583 మంది కళాకారులకు 24,514 ఉన్న జీతాన్ని, 31,868 రూపాయలకు పెంచడంతో కళాకారులు సంతోషంతో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, రాష్ట్ర సాంస్కృతిక సారథి అడ్మినిస్ట్రేటివ్ అధికారి విజయ్ కుమార్‌లకు కళాకారుల బృందాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల ఉన్నత చదవులకై చెక్కులు పంపిణీ

మణికొండ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03) ః పేద విద్యార్థులకు సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహాయోగ్ చారిటబుల్ ట్ర స్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు ఆద్వర్యంలో చైతన్య కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు రెండవ సంవత్సరం పూర్తి ఫీజు పూజా సింగ్, చక్రికలకు చెక్కులను కాలేజీ యాజమాన్యం ఎ. సంపత్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కౌన్సిలర్లు బిట్లు పద్మారావు, ఆలస్యం నవీన్‌కుమార్, ట్రస్టు అధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాధ్‌రెడ్డి, ట్రస్టు సభ్యులు త మ్మిశెట్టి రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




కందుకూరు : ఎస్సీ వర్గీకరణపై సుంప్రీంకోర్టు తీర్పుపట్ల ఎం.ఆర్.పీ.ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శనివారం నాడు ఎం.ఆర్.పీ.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌ను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ్మా మర్యాదపూర్వకంగా కలిసి... పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు మేడి మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజు, తదితరులు ఉన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సురక్షితం : ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): తల్లిపాలే బిడ్డకు సురక్షితమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి అన్నారు. బాలింతలంతా తమ బిడ్డలకు పోత పాలు కాకుండ తల్లిపాలే పట్టించాలని ఆమె సూచించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం నందిగామ మండలం జంగోనిగూడ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ సోని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సూపర్‌వైజర్ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లిపాలు తాపించాలని, తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సోని, ఏఎన్ఎమ్ రాజ్యలక్ష్మి, మంజుల, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.